డా॥ బి. వి. పట్టాభిరామ్

# ఎదగడానికి 7 మెట్లు

5

ఆత్మవిశ్వాసం
స్వయంకృషి
దేశభక్తి
ఆత్మాభిమానం
మనోబలం
పట్టుదల
క్రమశిక్షణ



368.422
పట్టాభి - ఎదగ
128577

పట్టాభి - ఎదగ
128577


## దేశభక్తి

ఎమెస్కో

# దేశభక్తి


"పిల్లలూ! మీరు ఎదుగుతున్న పిల్లలు చక్కగా చదువుకుంటున్న పిల్లలు రేపు మనదేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది అందుకే మీరు కూడా భగత్‌సింగ్‌లా దేశభక్తిని కలిగి ఉండాలి " అతనిగురించి ఇప్పుడు మీకు చెబుతాను

"అప్పటికి మనకింకా స్వాతంత్ర్యం రాలేదు బ్రిటీషువాళ్లు మన దేశాన్ని పరిపాలిస్తున్నారు ఆ కాలంలో పంజాబు రాష్ట్రంలో ఒక బడిలో మాస్టారు పిల్లల్ను ఒక ప్రశ్న అడిగాడు




మీరు పెద్దయ్యాక ఏమి చేస్తారు? అని ఒక పిల్లాడు నేను వైద్యుడి నవుతాను అన్నాడు ఇంకో పిల్లాడు నేను ఇంజనీరును అవుతాను అన్నాడు


ఇంకో పిల్లాడు నేను కలెక్టరు అవుతాను అన్నాడు అప్పుడు ఇంకో పిల్లాడు లేచి నేను మనదేశంనుంచి విదేశీ పాలకులను వెళ్లగొడతాను అప్పుడు మనదేశాన్ని మనమే పాలించుకోవచ్చు అన్నాడు అతని మాటలను విన్న మాస్టారు నువ్వు ఇదే పట్టుదలతో ఉంటే దేశానికి మంచిచేసే గొప్ప నాయకుడువు అవుతావు అన్నారు ఆ పిల్లాడి పేరు భగత్‌సింగ్.



భగత్‌సింగ్‌కు చిన్నప్పటినుంచి మంచి అలవాట్లుండేవి. పెద్దలను గౌరవించేవాడు తోటి పిల్లలతో స్నేహంగా వుండేవాడు. తను చెప్ప దలచుకున్న విషయాన్ని చక్కగా చెప్పేవాడు. భగత్‌సింగ్ తండ్రి కిషన్‌సింగ్ ఆయన దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూ వుండేవారు. తల్లి విద్యావతి ఆమె కూడా దేశభక్తురాలే



అప్పుడు మనదేశాన్ని బ్రిటీషువాళ్లు పరిపాలిస్తున్నారని చెప్పానుకదా! అది 1919వ సంవత్సరం అప్పటికి భగత్‌సింగ్ వయసు 12 సంవత్సరాలు




ఆకాలంలో
పంజాబులోని
"జలియన్‌వాలా బాగ్" అనే
ప్రాంతంలో కొందరు దేశభక్తులు ఓ
సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు దేశానికి
స్వాతంత్ర్యం ఎలా తీసుకు రావాలని చర్చిస్తున్నారు దానికి బ్రిటీష
రాజులకు చాలా కోపం వచ్చింది అంతే తుపాకులు, బాంబులు తీసుకుని
ఆ సమావేశం జరుపుతున్నవారిపై దాడిచేశారు ఎటూ దారిలేక
వందలాదిమంది చనిపోయారు ఆ ప్రాంతమంతా దేశభక్తుల శవాలతో
నిండిపోయింది రక్తంతో నేల తడిచిపోయింది ఆ సంఘటనను స్వయంగా
చూసిన భగత్‌సింగ్‌కు బ్రిటీషువారిపై చాలాకోపం వచ్చింది గుండె
మండిపోయింది ఈ బ్రిటీషువాళ్ళని ఎలా తరిమికొట్టాలి? ఒకటే ఆలోచన

భగత్‌సింగ్‌కు ఒక తాతయ్య వున్నాడు ఆ తాతయ్య అతనికి మనదేశం గురించి, మన చరిత్ర గురించి, మన సంస్కృతి గురించి వివరంగా చెప్పేవాడు.


భగత్‌సింగ్ మెల్లగా తాతయ్య దగ్గరకు వెళ్ళి "తాతయ్యా! మనం భారతీయులంకదా మనం ఇంతవరకు వేరే దేశాలమీద ఎప్పుడూ యుద్ధం చేయలేదు ఎవరి దేశాలను ఆక్రమించుకుని పాలించడానికి ప్రయత్నం చేయలేదు మరి ఈ బ్రిటీషువాళ్లు మనదేశాన్ని ఎందుకు ఆక్రమించుకొన్నారు? వాళ్ళు మనల్ని ఎందుకు పరిపాలిస్తున్నారు?" అని అడిగాడు

"బాబూ దీనికి కారణం మన భారతీయుల మంచితనమే. మన మంచితనాన్ని వాళ్లు పిరికితనం అనుకొని మనమీద అధికారం చెలాయిస్తున్నారు. అలాగే మనదేశంలో వున్న ప్రజలు అందరూ కలసిలేరు మతంపేరు మీద, కులం పేరుమీద విడిపోయి వున్నారు అలా వుండటం వలన మన దేశం మీద ఎందరో దండయాత్ర చేయగలుగుతున్నారు



మన కులం ఏదైనా, మతం ఏదైనా మనమంతా భారతీయులం మనదంతా ఒకటే జాతి మనమంతా కలిసి ఉంటే మనల్ని ఎవరూ ఏమీ చేయలేరు ఈ విషయం అందరూ తెలుసుకోవాలి" ఎంతో ఆవేదనతో చెప్పాడు తాతయ్య

భగత్‌సింగ్‌కు విషయం పూర్తిగా అర్ధమైంది తనతో ఉండే పిల్లల అందరితో ఈ విషయం చెప్పాడు అందరినీ ఒకటి చేశాడు. అందరూ కలిసి బ్రిటీషు వాళ్లను దేశం నుంచి తరిమి కొట్టాలని నిర్ణయం తీసుకున్నారు తండ్రి అనుమతి తీసుకుని జాతీయోద్యమంలో చేరారు



ఆ రోజుల్లో మనదేశంలో “విదేశీ వస్తు బహిష్కరణ” ఉద్యమం జరుగుతుంది గాంధీతాత నాయకత్వంలో ఈ ఉద్యమం జరుగుతుంది

“మనదేశంలో తయారైన వస్తువులనే మనం వాడాలి విదేశాలలో తయారైన వస్తువులు మనం వాడితే మనదేశంలో వస్తువులు తయారుచేసే చేతి వృత్తులవాళ్లకు పని ఉండదు వాళ్లు ఆకలితో మాడి మరణిస్తారు అందుకే మనమందరం మనదేశంలో తయారైన వస్తువులనే వాడదాం” అని గాంధీ తాత పిలుపు ఇచ్చారు

ఆ సందేశాన్ని మన భగత్‌సింగ్ బాగా ప్రచారం చేశాడు తన స్నేహితులందరినీ పోగు చేసి ఉద్యమాన్ని ప్రారంభించాడు



దేశభక్తిని రేకెత్తించే అతని ఉపన్యాసాలకు పిల్లలేకాదు పెద్దలుకూడా ఎంతో స్ఫూర్తిని పొందేవారు అందరూ ఉద్యమంలో పాల్గొన్నారు గ్రామాల్లో కూడా విదేశీ వస్తువులను మంటల్లో విసిరివేసి అందరూ స్వదేశీ మంత్రాన్ని జపించడం మొదలుపెట్టారు

ఓ సమావేశం తరువాత ఇద్దరు మిత్రులతో కలిసి భగత్‌సింగ్ ఇంటికి వచ్చాడు వాళ్ళకూ భోజనం పెట్టమన్నాడు తల్లికి కొంచెం మత విశ్వాసాలు ఎక్కువ ఆవిడ వాళ్ళను మీ కులమేమిటి నాయనా? అని అడిగింది






దానికి భగత్‌సింగ్ "అమ్మా! వాళ్ళు మనలాగే భారతీయులు మనం ఇలా కులం, మతం పేరుతో ఒకరినొకరు దూరం చేసుకోకూడదు అలా చేసుకోవడం వలనే బ్రిటీషువాళ్లు మనల్ని పరిపాలిస్తున్నారు" అని అన్నాడు భగత్‌సింగ్ మనస్సు తల్లి గ్రహించింది అందరికీ సాదరంగా భోజనం పెట్టింది


ఉద్యమంలో పాల్గొంటూనే చదువుయొక్క ప్రాధాన్యతను భగత్‌సింగ్ గుర్తించాడు మనం ఏం సాధించాలన్నా ముందుగా బాగా చదువుకోవాలని భగత్‌సింగ్ భావించాడు. వెంటనే లాలా లజపతి రాయ్ స్థాపించిన జాతీయ కళాశాలలో చేరాడు

కళాశాలలో తోటి విద్యార్థులకు దేశభక్తిని నూరిపోసేవాడు మన దేశ చరిత్రను చెప్పే కథలను నాటకాలుగా రాసి ప్రదర్శనలు ఇచ్చేవాడు సామ్రాట్ చంద్రగుప్త, రాణా ప్రతాప్ వంటి నాటకాలు పిల్లల్లో ఎంతో దేశభక్తిని పెంపొందించాయి మన భగత్‌సింగ్ మంచి నటుడు కూడా తను రాసిన నాటకాలలో ఆయనకూడా నటించేవాడు




ఆనాటి కళాశాల యాజమాన్యం కూడా భగత్‌సింగ్‌లాంటి యువకులు మాత్రమే యువతలో దేశభక్తిని పెంచగలరు అని భావించారు

తన 12 ఏళ్ళ వయసులో జరిగిన జలియన్‌వాలాబాగ్ సంఘటన అతని గుండెల్లో ఇంకా రగులుతూనే వుంది అతని మనసులో ఓ లక్ష్యం వుంది దానికోసం చదువుకుంటూనే ఊరూరా తిరుగుతూ విప్లవ సేనను తయారుచేసేవాడు బ్రిటీషువారిమీద రహస్య యుద్ధం చేసేవాడు అతని ఉద్యమం బ్రిటీషు పాలకులను గడగడలాడించింది తనతోటి యువకులలో దేశభక్తిని పెంపొందిస్తూ అతను అనేక సమావేశాలను నిర్వహించేవాడు ఆయుధాలనే ఆభరణాలుగా ధరించాలని పిలుపునిచ్చాడు



1929 ఏప్రిల్ 9

బ్రిటీషు ప్రభుత్వం భారతీయ కార్మికులకు కష్టం కలిగించే ఒక తీర్మానం చేయబోతుంది ఆ విషయం భగత్‌సింగ్‌కు తెలిసింది జలియన్‌వాలాబాగ్ సంఘటన అతని మనస్సులో మెదిలింది.




తన స్నేహితుడు
దత్తాతో రహస్యంగా
చర్చించాడు ఎవరూ
పసిగట్టకుండా అసెంబ్లీలో
ప్రవేశించాడు తెల్లదొరలపై బాంబుల
వర్షం కురిపించాడు భారతీయులకు అన్యాయం
కలిగించే ఏ తీర్మానాలను ఆమోదించకూడదని బాంబులు
విసిరానని చెప్పి ఆనందంగా బేడీలు వేయించుకున్నాడు

భగత్‌సింగ్ స్థాపించిన "నవజవాన్ భారత సభ"లో వేలాదిమంది యువకులు చేరారు. దేశ రక్షణకు నడుం కట్టారు మన దేశం నుంచి బ్రిటీషు పాలకులను తరిమి కొడతామని ప్రతిజ్ఞలు చేశారు

భారతదేశమంతా ఎక్కడ చూసినా భగత్‌సింగ్ గురించే చర్చ - ఎలాగైనా భగత్‌సింగ్‌ను రక్షించాలని భగత్‌సింగ్ అందరినీ వారించాడు. అతని సందేశం ఒకటే

"అందరూ ఐక్యంగా ఉండండి
భారతమాతను కాపాడండి"





ఇరవై అయిదేళ్ళు నుండకుండానే తెల్లదొరల చేతుల్లో వీరమరణం పొందిన మన జాతి రత్నం భగత్‌సింగ్

ఇప్పుడు మనకు స్వాతంత్రం వచ్చింది

మనల్ని మనమే పాలించుకుంటున్నాం

అయితే మన స్వాతంత్ర్యాన్ని మనం కాపాడుకోవాలి

దానికోసం మనం భగత్‌సింగ్‌లా తుపాకులు పట్టుకోనక్కరలేదు

దేశభక్తి అనే ఆయుధంతో మాత్రమే మనం స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలం

కులం, మతం, ప్రాంతం అనే భేదాలను మరచిపోయి మనం అంతా భారతీయులం అనే స్ఫూర్తితో ముందుకు నడవాలి మనమంతా కలిసి ఉంటే మనం ఏదైనా సాధించగలం మనదేశాన్ని అభివృద్ధి చేసుకోగలం మన దేశాన్ని గొప్పదేశంగా ప్రపంచ పటంలో నిలబెట్టగలం అదే నిజమైన దేశభక్తి అదే మనకోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్‌కు మనమిచ్చే నివాళి



దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్!

—గురజాడ



# ఎదగడానికి ఏడుమెట్లు

ఎంత అందమైన బంగారు నగకైనా తయారీ సమయంలో కొలిమిలో కాలక తప్పదు. ఆపైన సుత్తి దెబ్బలు, సూది పోడుపులు కూడా తప్పవు. అప్పుడే అది అందమైన ఆభరణం అవుతుంది.

అదేవిధంగా బాలబాలికలు విజయం సాధించాలంటే ఏడు లక్షణాలు అలవాటు చేసుకోవాలి.

ఏ వ్యక్తికైనా విజయానికి మొదటి మెట్టు **క్రమశిక్షణ**. క్రమశిక్షణ కలవారు ఏ పనినైనా సాధించగలరు. దానికి తోడు **పట్టుదల** ఉంటే ఇక తిరుగులేదు.

విజయసాధనలో కొన్ని సమస్యలు తప్పవు. అదరక, బెదరక **మనోబలంతో** ముందుకు సాగాలి. కష్టాలు కలిగినప్పుడు ప్రయత్నం విరమించకూడదు. నిరుత్సాహపడకూడదు.

ఎన్ని అవాంతరాలు వచ్చినా **ఆత్మాభిమానం** వదలకూడదు. మన విలువలు కాపాడుకోవాలి.

మనదేశానికి మనమేం చెయ్యగలమో ఆలోచించి **దేశభక్తితో** ముందుకు సాగిపోవాలి.

విజయం అనేది గమ్యంకాదు. అదొక నిరంతర ప్రయాణం.

అందుకే ప్రతిక్షణం **స్వయంకృషితో** ఎవరికివారే ప్రేరణ కలిగించుకుంటూ సాగిపోవాలి.

విజయానికి చివరి మెట్టు అయిన **ఆత్మవిశ్వాసం** మీ వైఖరిగా మారి చివరకు విజయం సాధించగలరు. విజయం మీదే.

ఎప్పుడూ మీతోనే ఉండే మీ




**Edhagadaniki Edu metlu-5**
**DESABHAKTHI**
by
**Dr. B.V. Pattabhi Ram**

First Published in January, 2005
Artwork by **Srikhar**
Designed by **Purushoth Kumar**
Printed at **Sai Srinivasa Printers**, Hyd
Published by **EMESCO BOOKS**
Eluru Road, VIJAYAWADA-2
Ph : 0866- 257 7498


Price : Rs.**30/-**

360.922